


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

సోమవారం 07, జూలై 2025 పేజీలు - 8


## జిల్లాలో నెల రోజుల్లో

# 1509 డ్రంకన్‌డ్రైవ్ కేసులు నమోదు..

### రూ. 5లక్షల 41వేల జరిమానా..

### 15 మంది మద్యంబాబులకు జైలు శిక్ష అమలు

### మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదం, నేరం ః జిల్లా ఎస్పీ కె నరసింహ



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః గత నెల రోజులుగా జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహిస్తూ జిల్లా కేంద్రం సహా అన్ని పోలీసు స్టేషన్‌ల పరిధిలో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వాహనదారులపై స్పెషల్ డ్రైవ్ ద్వారా 1509 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ కె నరసింహ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో 15 మందికి జైలు శిక్షలు పడగా మొత్తం కేసుల్లో రూ. 5లక్షల 41 వేలు కోర్టుల నందు జరిమానా కట్టించడం జరిగిందని వివరించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై సూర్యాపేట డివిజన్ పరిధిలో 957 కేసులు, కోదాడ డివిజన్ పరిధిలో 552 కేసులు నమోదు చేయబడ్డయన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదం, నేరం అందుకు జైలు శిక్షలు, జరిమానాలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. వాహనదారులు మద్యం తాగి వాహనం నడపడం ద్వారా ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా కాని రోడ్డు ప్రమాదాలకు కారకులవుతున్నారు. మద్యం తాగి వాహనం నడిపినవారు సైతం మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి అన్నారు. ఇది దృష్టిలో ఉంచి జిల్లా వ్యాప్తంగా మద్యం మత్తులో జరిగే రోడ్డు ప్రమాదాల నివారణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు పటిష్టంగా నిర్వహిస్తున్నామని వివరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వాహనదారులకు ముందుగా కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరు పర్చడం ద్వారా కోర్టులో జైలు శిక్షలు, జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని వాహనదారులు మద్యం సేవించి నడపవద్దని, తప్పిదాలతో ఇతరులు కూడా ప్రాణాలు కోల్పోయిన వారు, అంగవైకల్యంగా జీవితాలను కొనసాగిస్తు న్నారని, ఇకనైన వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, వాహనదారులు తమ గమ్యానికి సురక్షితంగా చేరుకోవడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని తెలిపారు.

### అంగరంగ వైభవంగా

# శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవం



**భువనగిరి జిల్లా బ్యూరో**

అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో ఈరోజు ఏకాదశిని పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు నవ కలుశ పంచామృత అభిషేకాన్ని నిర్వహించారు. ఉదయం 5:30 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు సుగంధ భరితమైన పుష్పమాలలను పట్టు పితంబరములను మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య తీసుకోని వచ్చి శ్రీ స్వామి వారికి తోమాల సేవ మరియు మేల్ చాట్ వస్త్ర సేవలో పట్టు వస్త్రములు సమర్పించడం జరిగింది. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో తొలి ఏకాదశి(శయన ఏకాదశి) పురస్కరించుకొని స్వామివారికి లక్ష తులసి సహస్రనామార్చన సేవను అర్చక స్వాములు ఘనంగా నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో,పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో

మిగతా 3లో

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన శాసనమండలి చైర్మన్



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పలువురికి సుమారు లక్ష ముప్పై ఏడు వేల ఐదు వందల రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం లబ్ధిదారులకు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ ఈ కార్యక్రమంలో ఉరుమడ్ల మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, పాకాల దినేష్, కురుపాటి లింగయ్య, ఉయ్యాల నరేష్ గౌడ్, మర్రి రమేష్ ,రూపనిఎల్లయ్య ,రూపని చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులకు ఇబ్బందిగా మారిన అండర్‌పాస్ బ్రిడ్జి

### – డ్రైనేజీ లేకపోవడంతో స్విమ్మింగ్‌పుల్ తలపించేలా వర్షను నీరు

### – డివైడర్ వలన నిత్యం పదుల సంఖ్యలో వాహనదారులకు గాయాలు

### – అధికారుల తీరుతో స్థానికుల నుండి పెద్ద ఎత్తున విమర్శలు



మేళ్లచెర్వు/చింతలపాలెం,మేజర్‌న్యూస్ః మేళ్లచెర్వు నుండి చింతలపాలెం వెళ్లే మార్గంలో నిర్మించిన అండర్‌పాస్ బ్రిడ్జి చిన్న వర్షానికి స్విమ్మింగ్ పూల్‌లా నీరు చేరడంలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చింతలపాలెం – మేళ్లచెర్వు మార్గంలో నిర్మించిన అండర్‌పాస్ బ్రిడ్జి గత రెండురోజులుగా కురుస్తున్నటువంటి వర్షాలకు ఈ బ్రిడ్జి ఓ మినీ స్విమ్మింగ్ పూల్‌లా కనపడుతుంది. గత పదేళ్లుగా బ్రిడ్జి నిర్మాణం కొనసాగి ఇటీవలే పనులు పూర్తయ్యాయి. అయినా సమస్యలు మాత్రం అలాగే కొనసాగుతుండటం స్థానికులను తీవ్ర అసంతృప్తికి గురి చేస్తోంది. చిన్ననాటి వర్షానికే నీటి మట్టం పెరిగి, ద్విచక్రవాహనదారులు నిత్యం ప్రమాదాలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా బ్రిడ్జి డివైడర్ వద్ద మార్గం సరిగా కనిపించక పోవడంతో వాహనదారులు నీటితో పడిపోతున్నారు. భారీ వర్షాలు కురిస్తే పరిస్థితి దారుణంగా మారే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతున్న ప్రజలు....**

ఏళ్ల తరబడి బ్రిడ్జి నిర్మాణం జరిగింది. కానీ ఓ వర్షానికి రోడ్డంతా నీటిమయం కావడం ఏమిటి? ఇది ఇంజనీర్ వైఫల్యం కాదు అంటే ఇంకేమిటి? అంటూ స్థానికులు ఘాటు విమర్శలు చేస్తున్నారు. అంతేకాకుండా ఎలాంటి డ్రైనేజీ సదుపాయాలు లేకపోవడం వలనే ఇంత నీరు చేరుతోందని మండిపడుతున్నారు. తక్షణమే తగిన డ్రైనేజీ మార్గం ఏర్పాటు చేయాలి. బ్రిడ్జి నిర్మాణ నాణ్యతపై విచారణ జరిపించాలి. ద్విచక్ర వాహనదారుల రక్షణ కోసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి. అండర్‌పాస్‌లో నీరు నిలిచే ప్రతి వర్షానికి ప్రజలు బాధపడటమే కాదు ప్రమాదాలను ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పునరుద్ధరణ చర్యలు చేపట్టకుంటే ప్రజల ఆగ్రహం మరింత పెరిగే అవకాశముంది.

**ఇది బ్రిడ్జి కాదు .. ఇంజనీర్ వైఫల్యానికి బ్రాండ్ అంబాసీడర్**

**– గంజి హనుమంతరావు**

ఒక బ్రిడ్జి నిర్మించేందుకు పదేళ్లు పట్టింది. కానీ చిన్న వర్షానికి లోపాలు బయటపడుతున్నవి. డ్రైనేజీ లేని బ్రిడ్జి నిర్మాణం వలన స్థానిక ప్రజలు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ ఇంజనీర్ వైఫల్యం స్పష్టంగా కనపడుతుంది.

సూర్య www.suryaa.com



# జగ్జీవన్ రామ్ వర్ధంతి

భువనగిరి జిల్లా బ్యూరో



భారతదేశ మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణంలోని జగ్జీవన్ రావు చౌరస్తా వద్దగల విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేస్ చిస్తి పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ అది సామాన్య దళిత కుటుంబంలో జన్మించిన జగ్జీవన్ రామ్ ఓటమి ఎరుగని నేత అని ఉత్తమ పార్లమెంట్ సభ్యునిగా కేంద్ర మంత్రిగా దేశ ఉప ప్రధానిగా ఎన్నో సేవలు అందించాలని, ముఖ్యంగా అనేక శాఖలు నిర్వహించిన మంత్రిగా ప్రత్యేక గుర్తింపు పొందారని హరిత విప్లవం ఇండియా పాకిస్తాన్ ఇండియా చైనా యుద్ధ సమయాలలో దేశ విజయం కోసం కీలకపాత్ర పోషించారని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు జగ్జీవన్ రామ్ ని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి షరీఫ్, పిట్టల బాలరాజు, నాగారం శంకర్, కైరం కొండ వెంకటేష్ ,పోకల యాదగిరి, చల్లగురువుల రఘు బాబు, ఎండి మజహర్, గుర్రాల శ్రీనివాస్, కాకునూరి మహేందర్, ఎండి సలావుద్దీన్, ఎలిగే సురేందర్, అందే నరేష్, వస్తుపు ల సాయి, తదితరులు పాల్గొన్నారు.



**కోదాడ :** కోదాడ పట్టణంలో జగ్జీవన్ రామ్ 39 వ వర్ధంతిని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా దక్షిణ తెలంగాణ ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ, బాబు జగజీవన్ రావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చింతాబాబు మాట్లాడుతూ పరిపాలనా దక్షకుడు, పేదల పెన్నిధి, కార్మికుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిన మానవతావాది అని ఆయన సేవలను కొని ఆడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి బాణాల అబ్రహం మాదిగ , జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి నాగేశ్వరరావు , పట్టణ ఎమ్మెస్ ఎఫ్ అధ్యక్షులు పిడమర్తి బాబురావు , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘము ఆధ్వర్యంలో ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘము వ్యవస్థాపక అధ్యక్షులు పోతగళ్ల దానయ్య, గౌరవ అధ్యక్షులు పెద్దల యాదయ్య, యువజన సంఘము అధ్యక్షులు పోతగళ్ల సతీష్,మాదిగ మహాజన సంఘము అధ్యక్షులు నల్ల లక్ష్మణ్, కొమ్ము లక్ష్మణ్, బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘము మాజీ అధ్యక్షులు జోగు బాలెందర్, చెర్కు నరేష్, గ్యార సందీప్,మూటపురం నవీన్,కొమ్ము సంతోష్, యువజన సంఘము కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.





**మోత్కూర్ :** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాలు, పేద వర్గాల అభివృద్ధి కొరకు పాటుపడిన మహానీయుడని, అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని, భారత స్వాతంత్ర సమరయోదుడు, కేంద్ర మంత్రి వర్గంలో ఉపప్రధానిగా పనిచేస్తు దేశానికి ఎనలేని సేవలందించిన నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కూరెళ్ల శ్రీరాములు, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు మెంట నగేష్ , స్వామి రాయుడు, ఎర్రవెల్లి నర్సయ్య, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు గజ్జెల్లి వినోద్, గొలుసుల దుర్గయ్య, గజ్జెల్లి మహేష్ , బందెల రవి,రాంపాక పాపయ్య, కూరెళ్ల రాములు, కూరెళ్ల కుమార్,వస్తుప్పుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులెవరు ఆందోళన చెందవద్దు

## యధావిధిగా యూరియా అమ్మకాలు

### ఆందోళనకు కారకులైన డీలర్లపై కఠిన చర్యలు

### జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : జిల్లాలో వానకాలం రైతులు సాగు చేస్తున్న పంటలకు సరిపోను యూరియా అందుబాటులో ఉందని డీలర్లు యధావిధిగా యూరియా అమ్మకాలు జరుపుతారని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఆదివారం కోదాడ పట్టణంలో ఫెర్టిలైజర్ అసోసియేషన్ నాయకులు, వ్యవసాయ అధికారులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యూరియా అమ్మకాలు నిలిపివేస్తున్నట్లు ఫెర్టిలైజర్ షాపు యజమానులు తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారని,నేటి నుండి యధావిధిగా యూరియా అమ్మకాలు జరుగుతాయన్నారు. రైతులు ఇప్పుడే వరి సాగు, విత్తనాలు వేస్తున్నారని యూరియా వేసే సమయం రాలేదని ముందస్తుగా యూరియాను కొనుగోలు చేయాల్సిన అవసరం లేదన్నారు. ఈ సీజన్లో రైతులకు సరిపడా యూరియా, ఇతర ఎరువులు రైతులకు సకాలంలో అందించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అదేవిధంగా యూరియా అమ్మకాలు నిలిపివేస్తున్నట్లు రైతులు ఆందోళన చెందెందుకు కారకులైన వారిపై,యూరియాను బ్లాక్ చేసిన అధిక ధరలకు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఫెర్టిలైజర్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ఒక్క యూరియా బస్తా అమ్మితే 30 రూపాయలు లాస్ వస్తున్నందున తాము యూరియా సరఫరా చేసే కంపెనీల పై ఒత్తిడి తెచ్చేందుకే తమ అసోసియేషన్ నాయకులు అంతా కలిసి సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం చేశామని రైతులను కానీ ప్రభుత్వాన్ని కానీ ఇబ్బంది పెట్టే ఆలోచన తమకు లేదన్నారు. తాము తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నామన్నారు. నేటి నుంచి యధావిధిగా యూరియా అమ్మకాలు కొనసాగిస్తామన్నారు. ఈ సమావేశంలో ఏవోలు రజని, రాజు, ఫెర్టిలైజర్ డీలర్స్ ఉపాధ్యక్షులు జూలకంటి రామిరెడ్డి, డీలర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కడారి అంజయ్య యాదవ్ జన్మదిన వేడుకలు

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : పిట్టలగూడ గ్రామంలో పోలే రామచంద్రం ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు కడారి అంజయ్య యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడారి అంజన్న యువసేన సభ్యులు పాల్గొనడం జరిగింది

# ప్రైవేట్ టీచర్ల సేవలను ప్రభుత్వం గుర్తించాలి

### టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు విజయ్ కుమార్




కోదాడ, మేజర్‌న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి చేస్తున్న సేవలను గుర్తించి,రాష్ట్రంలో ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ కుమార్ కోరారు. సూర్యాపేట జిల్లా అసంఘం కమిటీ సమావేశం కోదాడ పట్టణంలోని తేజ విద్యాలయంలో ఆదివారం ఉదయంజరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఏ. విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వేలాది ప్రైవేట్ టీచర్లు అధిక మంది అతి తక్కువ జీతాలకు విద్య సేవలందిస్తున్నారు. అయినా వారికి ప్రభుత్వ పరంగా గుర్తింపు లేకపోవడం బాధాకరం అని,వెంటనే ప్రభుత్వం స్పందించి, వారి సేవలను గుర్తించి, అన్ని రకాల సంక్షేమ పథకాలలో ప్రయారిటీ కల్పించాలి అని డిమాండ్ చేశారు. ప్రైవేట్ టీచర్లకోసం ఒక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి, రిజిస్ట్రేషన్ చేసి అందరికి ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలి అని, రాజీవ్ యువకిరణాలు, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డ్స్ వంటి సంక్షేమ పథకాలలో కూడా ప్రైవేట్ టీచింగ్ ఫ్యాకల్టీ కి ప్రాధాన్యత తప్పక ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. ప్రైవేట్ టీచర్ల పిల్లలకు విద్యా రుణాలు, స్కాలర్‌షిప్‌లు అందించాలి కోరారు. ఈ సందర్భంగా టిపిటిఎల్ఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు జే నరసింహారావు మాట్లాడుతూ ప్రైవేట్ టీచర్లకు వేసవి కాలంలో మొత్తం జీతం ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ అన్ని విద్యా సంస్థలు తప్పక అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు నాగమణి, కోశాధికారి బత్తిని శ్రీనివాస్, జిల్లా నాయకులు కె.వి. సార్, రాజా రమేష్, శ్రీనివాస్, మల్లికార్జున్ సతీష్ ఎషియాన్ తాజ్ బర్ర శ్రీ ను తదితరులు పాల్గొన్నారు.

# పెంపుడు కుక్కలకు రేబిస్ టీకాలు



కోదాడ, మేజర్‌న్యూస్ : "జూనోసిస్ డే పురస్కరించుకుని కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సూర్యాపేట జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక అధికారి డా . శ్రీనివాసరావు పాల్గొని పెంపుడు కుక్కలకు రేబిస్ టీకాలను ప్రారంభించారు. అనంతరం పెంపుడు జంతువుల యజమానులకు ఏర్పాటు చేసిన అవగాహనా సమావేశం లో మాట్లాడుతూ ఆదిమానవుల కాలం నుండి మనిషి తనకు తోడుగా జంతువులను సాకే అలవాటు ఉంది అని అది మారుతున్న కాలాన్ని బట్టి సమాజ అవసరాలు నేడు మానవాళిని పెంపుడు జంతువుల వైపు మరింతగా మళ్లించి ఈరోజు జంతువులను సైతం మన కుటుంభ సభ్యులుగా సాకుతున్న స్టేజీకి వచ్చాము అన్నారు. పెంపుడు జంతువుల పెంపకంలో ఏమాత్రం అశ్రద్ధవహించినా వాటి యజమానుల ప్రాణాలకే ప్రమాదమయ్యే సాంక్రమిక అంటువ్యాధులు పొంచి ఉన్నాయి అని,అట్టి వ్యాధుల్లో ప్రముఖమైనది రేబీస్ వ్యాధి అన్నారు. నివారణ తప్ప చికిత్స లేని అతి ప్రమాదకరమైన ఈ వ్యాధి సంవత్సరానికి ఒక్క టీకాతో పక్కాగా మన ప్రాణాల్ని కాపాడుతుంది అని తెలిపారు. అంతటి ప్రాదాన్యం ఉంది కాబట్టే ఈరోజు కోదాడ లో పెంపుడు జంతువులకు రేబీస్ నివారణ టీకా కార్యక్రమాన్ని ఒక ఉత్సవ వాతావరణంలో నిర్వహించడం జరిగిందని, భవిష్యత్ లో కోదాడ పట్టణం లో ఉన్న ప్రతీ పెంపుడు జంతువు కి ఈ టీకా సకాలంలో వేయించాలని సూచించారు. అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య మాట్లాడుతూ 93 కుక్కలకి,16 పిల్లులకి ఉచితంగా రేబీస్ నివారణ టీకాలు వేయించడం జరిందని , ప్రాంతీయ పశువైద్యశాలలో నిరంతరం రేబీస్ నివారణ టీకా అందుబాటులో ఉందని తెలిపారు. ఈకార్యక్రమములో కోదాడ మండల పశువైద్యాధికారి డా మధు, కాపుగల్లు పశువైద్యాధికారి డా సురేంద్ర , సంచార అంబులెన్స్ పశువైద్యాధికారి డా వినయ్, సిబ్బంది రాజు, చంద్రకళ, అఖిల్ కర్ణ తదితరులు పాలొన్నారు.

# వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు





చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల వ్యాప్తంగా మండలంలోని వివిధ గ్రామాలలో తొలి ఏకాదశి వేడుకలు వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. . వేకువ జాము నుంచే వివిధ ఆలయాలలో ఆయా ఆలయ కమిటీ వారు ప్రత్యేక పూజలు ,శివాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.వివిధ దేవాలయాలలో భక్తులు పొటేత్తారు. మాల్ వెంకటేశ్వర్ నగర్ లోని కొండపైన వెంకటేశ్వర స్వామి దేవాలయంలో, రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు పొటేత్తారు.. రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శనివారం స్వాతి నక్షత్రంలో జన్మించిన ఆవు దూడకు ఈరోజు ఏకాదశి సందర్భంగా వెంకటలక్ష్మి అని పేరు పెట్టారు. చైర్మన్ ఊరే .లక్ష్మణ్ శ్రీదేవి దంపతులు ,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు .అదేవిధంగా గోడ కండ్ల వేణుగోపాల్ స్వామి దేవాలయంలో భక్తులు తొలి ఏకాదశి సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు చేశారు. వింజమూరు సాగర్ హైవేపై ఉన్న శ్రీ కలియుగ హరి హర క్షేత్రంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.. చింతపల్లి రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో, చింతపల్లి సాయి సన్నిధిలో వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు. ఆయా దేవాలయాలలో ఆలయం కమిటీ చైర్మన్లు ,ధర్మకర్తలు, వేద బ్రాహ్మణులు, పూజారులు , కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

**కోదాడ :** తొలి ఏకాదశి వేడుకలను ఆదివారం కోదాడ నియోజకవర్గం వ్యాప్తంగా



ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అన్ని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి అనంతగిరి మండల కేంద్రంలోని దేవాలయంలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా పడి, పంటలు బాగా పండి, రైతులు ప్రజ లందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి ఇంటిలోనూ పేలాల పిండిని తయారుచేసి ప్రసాదంగా స్వీకరించారు.

***పోలీస్ స్టేషన్ భవన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే. ===========***



అనంతగిరి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న పోలీస్ స్టేషన్ తాసిల్దార్ భవన కార్యాలయాల కోసం స్థలాలను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, ఆర్డీవో సూర్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాసరెడ్డి, డేగ కొండయ్య, మాజీ జెడ్పిటిసి కొనత%శీ% ఉమా, బుర్ర పుల్లారెడ్డి, ఈదుల కృష్ణయ్య, తాసిల్దార్ తో పాటు పలు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా పీర్ల పండుగ ఉత్సవాలు



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం చామ్లేడు గ్రామంలో పీర్ల పండుగ (మొహరం) ను కుల మతాలకు అతీతంగా ఘనంగా నిర్వహించారు. హిందూ ముస్లిం భాయ్ భాయ్ అని భారతీయ సంస్కృతిని కళ్ళకు కట్టినట్టుగా చూపించారు. ఈ సందర్భంగా షేక్ సిరాజు, మాట్లాడుతూ మొహరం విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి సులేమాన్,ఎండి నిరంజన్ షేక్ రియాజ్,షేక్ నజీర్,షేక్ సయ్యద్ మియా,షేక్ హుస్సేన్, పోగాకు కొండలు,పొగాకు శంకరయ్య, పగిల రమేష్, పగడాల మణిసూదన్, గ్రామస్తులు శివ శర్మ పగిడిమర్రి వెంకటేశం, గాదెపాక ఏడుకొండల్, గాదెపాక యాదయ్య,ధోటి భూషలు, ధోటి యాలాద్రి, తదితరులు పాల్గొన్నారు

***భూదాన్‌పోచంపల్లి :*** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రం మరియు మండల



కేంద్రాలలో మొహరం పండుగ వేడుకను ఘనంగా నిర్వహించారు.మున్సిపల్ కేంద్రంలోని హసేన్-హుస్సేన్ యువజన సంఘం ఆధ్వర్యంలో పీర్లను ఊరేగిస్తూ పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హసైన్-హుస్సేన్ యువజన సంఘం అధ్యక్షులు కొండ శివకుమార్,ఉపాధ్యక్షులు జింకల లింగస్వామి,ఎండి గౌస్,ప్రధాన కార్యదర్శి పుప్పాల రవి,కోశాధికారి జింకల సైదులు,సహాయ కార్యదర్శి కొత్త రాజు,గునీగంట శంకర్,సంయుక్త కార్యదర్శి ఉపేందర్,కొత్త సందీప్,ప్రచార కార్యదర్శులు జింకల కుమార్,మోటార్ నవీన్,కార్యనిర్వాహన కార్యదర్శులు వర్గాల వినయ్,గోరుకంటి చిన్న శివ,కార్యవర్గ సభ్యులు మెరుగు సతీష్,అన్నం శ్రీశైలం,తంగెళ్ల శేఖర్,శరత్,జింకల శ్రీకాంత్,కొత్త మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని జూలూరు గ్రామంలో ఆదివారం మొహరం పండుగను పురస్కరించుకొని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై పీర్ల కొట్టంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లింలు వారికి దట్టి కట్టి, శాలవాలతో ఘనంగా సన్మానించారు.లాల్ సాబ్ సైదాబాద్, పీర్లకు దండలు వేసి ఆయన నివాళు లర్పించారు. పీర్ల కొట్టానికి నిర్మాణం కోసం 50 వేల ఎమ్మెల్యే వారికి విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి ,మండల ఉపాధ్యక్షులు కాసుల అంజయ్య ,చింతల శ్రీశైలం ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దాసరి నరసింహ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రేణిగుంట్ల లాలయ్య,సుర్వి వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పాముకుంట్ల దయాకర్, నాయకులు వెంకటేష్, బాబు, బాలకృష్ణ,ముస్లిం సోదరులు చాంద్ పాషా,నజీర్ ,కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

భాగంగా ఈరోజు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మంగ సత్యనారాయణ

## అభినందించి నియామక పత్రం అందించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరి గుట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మంగ సత్యనారాయణ నియామకం అయ్యారు. నియామక పత్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవర్ రెడ్డి, మంగ సత్యనారాయణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయి లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగ సత్యనారాయణకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. కీలకమైన యాదగిరిగుట్ట మండల అధ్యక్ష పదవి బాధ్యతలను మంగ సత్యనారాయణకు అప్పగిస్తున్నామని పార్టీని మండలంలో మరింత పెద్ద ఎత్తున బలోపేతం చేసేందుకు ఆయన కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నూతనంగా యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఎన్నికైన మంగ సత్య నారాయణకు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మండల పట్టణ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సాయి సన్నిధిలో ముత్తు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : మాల్ శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ .ముత్తు పెళ్లిరోజు సందర్భంగా చింతపల్లి సాయి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద బ్రాహ్మణులు ఆశీర్వదించి బాబా మేమెంటో అందజేశారు. కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మరియు పలువురు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# వినూత్న రీతిలో విద్యాబోధన చేస్తున్న మామిడి వెంకటయ్య



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : అనునిత్యం విభిన్నమైన విధానాలతో విద్యాబోధన చేస్తు విద్యా విషయాలను విద్యార్థులలో పెంపొందించడంలో విభిన్నమైన పరికరాలను వాడుతూ జాలి ఫోనిక్స్ ద్వారా విద్యార్థులలో ఇంగ్లీష్ భాషను నేర్చుకోవడం కోసం పదజాలం పలకడం కోసము గ్రామర్ ని అర్థం చేసుకోవడం కోసం అక్షరాల నేర్పించడం కోసం చింతగింజలను అగ్గిపుల్లలను వాడుతూ గణిత శాస్త్రానికి సంబంధించిన సామర్థ్యాలను కూడా పెంపొందించడం జరుగుతుంది విద్యార్థులకు భాషా జ్ఞానంతో పాటు గణేష్ సామర్థ్యాలను పెంపొందించడానికి ఎంతో ఉపయోగపడతాయి

# ప్రథమ స్థానం సాధించిన ఆకాంక్ష హైస్కూల్ విద్యార్థి



హాలియా, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ప్రథమ స్థానం సాధించిన ఆకాంక్ష హై స్కూల్ విద్యార్థి హనుమకొండ జిల్లాలో 5,6 తేదీల్లో జరిగిన అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ 600 మీటర్స్ రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం ఆకాంక్ష హై స్కూల్ విద్యార్థి ఆర్ పవన్ కుమార్ సాధించినట్టు ప్రిన్సిపల్ మోదాల రవీందర్ తెలిపారు. రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సాధించిన విద్యార్థిని కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు,డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు,పీఈటి ఆవుల చంద్రశేఖర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

## చిట్టిప్రోలు యాదగిరి

హాలియా, మేజర్‌న్యూస్ : ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చిట్టిప్రోలు యాదగిరి అన్నారు. ఆదివారం హాలియాలో లైన్స్ క్లబ్, ఆదిత్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత చెవి ముక్కు గొంతు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఏర్పాటుచేసిన ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు. వైద్య శిబిరానికి సహకరించిన ఆదిత్య హాస్పిటల్ ఎండి రవీందర్ రెడ్డిని, డాక్టర్ కర్ణ రవీందర్ రెడ్డిని అభినందించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 100 మంది ప్రజలు పాల్గొని వైద్య సేవలు పొందారు. ఈ కార్యక్రమంలో హాలియా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు వీరమల్ల శ్రీనివాస్, కార్యదర్శి సక్కు నాయక్, కోశాధికారి రామకృష్ణ, సభ్యులు నులక వెంకట్రెడ్డి పేలపుడి బాలకృష్ణ, రామాంజి రెడ్డి, కృష్ణయ్య, పోలా వెంకటేశ్వర్లు మంచుకొండ శ్రీనివాస్, సంతోష్, వెంకట్రాంరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.




### 700 సర్వేనెంబర్‌లో స్థలం కేటాయించి

# ఇంటి నిర్మాణం లబ్ధిదారులకు ఇవ్వాలి

## – సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

భువనగిరి జిల్లా బ్యూరో



సిపిఎం పట్టణ కమిటీ ఇంటి స్థలాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో 700 సర్వే నెంబర్ లబ్ధిదారులతో ఇండ్లు లేనటువంటి వారితో గుడిసెలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ2005 లో 700 సర్వే నెంబర్ లో కాగితాలు ఇచ్చి 20 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇంకా ఇంటి స్థలాన్ని కేటాయించలేదు లబ్ధిదారులు ఎమ్మార్వో, ఆర్డీవో కలెక్టర్ ఆఫీస్ చుట్టూ తిరిగి తిరిగి అధికారులు స్పందించకపోగా చివరకు ఈరోజు నా స్థలంలో గుడిసెలు వేయడం జరిగింది. భువనగిరి పట్టణంలో ఎంతోమంది ఇండ్లు లేని పేదలు ఉన్నారు. కాకపోతే మీటింగ్ లో పాలకులు మారిన అధికారులు మారిన పేదలకు ఇళ్లస్థలాలు ఇచ్చిన దాఖలు లేవు. కాయకష్టం చేసుకొని వచ్చిన డబ్బులతో ఇంటికి రాయి కట్టలేక ఇండ్లు లేని పేద ప్రజలు అవస్థలు పడుతున్నారు. కావున అధికారులు పాలకులు అర్హులైన వారికి ఇంటి స్థలం చూపించి ఇండ్ల నిర్మాణం చేయి వరకు ఈ పోరాటం కొనసాగిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, కార్యదర్శి వర్గ సభ్యులు గంధ మల్ల మాతయ్య, కల్లూరి నాగమణి, బర్లవెంకటేశం, వల్దాస్ అంజయ్య, రాహుల్, రియాజ్,సాజిత్, నరాల నరసింహ, కొత్త లలిత, కొత్త లక్ష్మయ్య, అరుణ, మంజుల, చంద్రశేఖర్, నార కళావతి, ఇక్కుర్తి కళావతి, నాగమణి, వరలక్ష్మి, సుజాత, సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రేబీస్ వ్యాధి నివారణకు కుక్కలకు ఉచిత టీకాలు

భువనగిరి జిల్లా బ్యూరో



భువనగిరి పట్టణ ప్రాంతీయ పశు వైద్యశాలలో ప్రాణాంతక రేబీస్ వ్యాధి నివారణకు ఉచితంగా టీకాల కార్యక్రమం ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీరారెడ్డి అదనపు కలెక్టర్, జిల్లా పశువైద్య మరియు పశు సంవర్ధక అధికారి డా, మోతిలాల్ పాల్గొన్నారని ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా, కె గోపిరెడ్డి అన్నారు. అనంతరం డాక్టర్ కె. గోపి రెడ్డి మాట్లాడుతూ చికిత్స కన్నా నివారణ మేలన్న సామెత ప్రకారం నేటి సమాజంలో మానవాళితో మమేకమై జీవిస్తున్న పెంపుడు జంతువుల నుండి మానవాళికి సంక్రమించే అంటువ్యాధులలో రేబిస్ ముఖ్యమైన ప్రాణాంతక వ్యాధి నివారణకు మూడు మాసాలు దాటిన కుక్కలకు ఉచితంగా రేబీస్ నివారణ టీకాలు వేయటము, భువనగిరి పట్టణ మరియు పరిసర గ్రామాల జంతు ప్రేమికులు తమ తమ కుక్కలను ఉచిత రేబీస్ టీకా కార్యక్రమానికి తమ పెంపుడు జంతువులకు టీకాలు వేయించి వాటి ఆరోగ్యంతో పాటు మీ ఆరోగ్యము కాపాడుకోవాలని అసిస్టెంట్ డైరెక్టర్ డా కె.గోపి రెడ్డి చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో సహాయ సంచాలకులు డాక్టర్ కే. శ్రీనివాస్, రిటైర్డ్ సంయుక్త సంచాలకులు డాక్టర్ వి. కృష్ణ, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రాం చంద్రారెడ్డి, యం. చంద్రారెడ్డి,డాక్టర్ సునీత,చైతన్య డాక్టర్ ప్రత్యుష, డాక్టర్ గిరి, డాక్టర్ భాస్కర్, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ అనిల్ రెడ్డి, పశువైద్య సిబ్బంది మరియు బాలాజీ వెటర్నరీ మెడికల్ %& జనరల్ స్టోర్,ఓనర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో 98 కుక్కలకు ఉచిత రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం నందు రాచకొండ పోలీస్ డాగ్ స్క్వాడ్ తో గౌరవ వందనం స్వీకరించడం జరిగింది.

# రాష్ట్ర బంజారా ప్రజలు 8న మంగళవారం సీత్లా భవాని పండుగ జరుపుకోవాలి

## – భూక్యా సంతోష్ నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

భువనగిరి జిల్లా బ్యూరో



బంజారా గిరిజనలు ఎంతో పవిత్రంగా పూజించుకునే సీత్లా భవానీ (దాటుడు) పండుగను ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తారు, కానీ వేరు వేరు తేదీలో కాకుండా ఈనెల తేదీ 08-07 2025 శుక్లపక్షం చాందిని రాత్ మొదటి మంగళవారం రోజున ప్రపంచవ్యాప్తంగా శీతల భవాన్ని పండుగను అందరూ ఒకేరోజు జరుపుకోవాలని బంజర జాతి యొక్క ఐక్యతను చాటుదామని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్ కోరారు, ఈ సందర్భంగా ఆయన ఆదివారం రోజున మాట్లాడుతూ ప్రపంచంలో ప్రకృతిని పూజించే ఏకైక సంస్కృతి గిరిజన సంస్కృతి, గిరిజనుల ప్రత్యేకత అని, ప్రపంచ భిన్న సంస్కృతిలో గిరిజన సంస్కృతి వేరు అని,గిరిజనుల కట్టు బొట్టు వేషాధరణ ఆచార వ్యవహారాలు సంస్కృతి సాంప్రదాయాలు అతి పవిత్రమైనది అన్నారు, అడవి తల్లిదమ్ముకొని అడవితల్లిని చదివిన చేసి పంటలు పండించి దేశానికి అన్నం పెట్టే గొప్ప సంస్కృతి గిరిజన సంస్కృతి, అదేవిధంగా పండుగల సందర్భంగా పశువులను అలంకరించడం గిరిజన జాతి పూర్వీకుల నుండి ఆనవాయితీగా వస్తుందన్నారు, ఏడుగురు అమ్మవార్లు వారు కాళికామాత, తులజా భవాని, మేరమ్మ యాడి,( జగదాంబ మాత) శీతల భవాని, మంత్రాల్ మాత, హింగ్లజ్ మాత, ధ్వల్ అంగల్ యాడీలను కొలువు దిర్చి, ప్రజలు పంట పైర్లు పశు సంపద ఆరోగ్యంగా ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆషాడ మాసం శుక్లపక్షం మొదటి లేదా రెండో మంగళవారం గిరిజన జాతి శోభ ఉట్టిపడేలా శీతల భవాని పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు, ప్రతి సంవత్సరం ఈ మాసంలో వచ్చే నాలుగు మంగళవారాలలో వేరు వేరుగా దాటుడు పండుగను జరుపుకుంటున్నారు, అయితే అలా కాకుండా ఇకనుంచి బంజారా గిరిజనులంతా ఒక్కటై శుక్లపక్షం (చాందిని రాత్) మొదటి మంగళవారం జరుపుకోవాలని కోరారు లంబాడీ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకంగా నిలిచే శీతల భవాని పండుగను జూలై 8 మంగళవారం రోజున రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులంతా ఐక్యమై ఒకేసారి జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి

చిట్యాల, మేజర్‌న్యూస్ : భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు సిద్ధాంతకర్త డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆదివారంవనిపాకల గ్రామంలో ఘన్నంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ మండల అధ్యక్షులు పీక వెంకన్న ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ హిందూ మహాసభ కేవలం రాజకీయేతర శక్తి కాకూడదు, అని మంత్రి పదవికి రాజీనామా చేసి పార్టీని స్థాపించడం జరిగిందని, ఆర్టికల్ 370 ని వ్యతిరేకిస్తూ, ఏక్ దేశ్ మే దో ప్రధాన్, దో విధాన్, దో నిషాన్ నహీ చలేగా అని నినదిస్తూ, జమ్మూకాశ్మీర్ కి పోయే క్రమంలో పోలీసులు అరెస్టు చేయడం, నాటి కాంగ్రెస్ నాయకుల కుట్ర వల్ల జైలులో మృతి చెందడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పున్న విష్ణు, ఉపాధ్యక్షులు గుంటోజు నాగాచారి , శివకోటి ప్రవీణ్, మోర ధనుంజయ, పీక మహేష్, పీక నరేష్ ,యాదయ్య , ట్రెజరర్ అశోక్ గౌడ్ , లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా, కార్మిక,రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ కార్మికులను కోరారు.ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐటియూసి అనుబంధ సూర్యాపేట జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మూడవసారి అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికులు, రైతుల పైన దాడి తీవ్రతరం చేసిందని, నాలుగు నల్ల చట్టాలను ఆచరణలో పెట్టాలని చూస్తుందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ సంస్థలకు అప్పచెబుతున్నారని,భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో ఇన్సూరెన్స్‌లను,ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే ప్రయత్నం ఆపాలన్నారు.సార్వత్రిక సమ్మెను జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్నిరంగాల కార్మికుల సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మారుడి శ్రీనివాసరెడ్డి,జెట్టి ప్రసాద్, హుస్సేన్, రాఘవరెడ్డి, జక్కుల శ్రీనివాస్, తమ్మిశెట్టి రవి, జక్కుల రమణ, తురక అంజయ్య పాల్గొన్నారు.

**పెన్‌పహాడ్ :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు



వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ పొట్లపాడు. మాసారు.. గ్రామంలో ఉపాధి హామీ కార్మికులకు తో సమ్మె కడ పత్రాల తో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు కృష్ణ. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు. పాల్గొని మాట్లాడారు, మోడీ ప్రభుత్వం పదేళ్ల పాలనలో దేశాన్ని మొత్తం కార్పొరేట్ శక్తులకు అనుకూల చట్టాలను అమలు చేస్తున్నారని అందులో భాగంగానే పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉండే.4 లేబర్ కోడ్ లు తెచ్చారని వారు అన్నారు ఉపాధి హామీ కూలీలకు కొలతలు లేకుండా రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని ఉపాధి హామీ పనిని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుంది కావున ఉపాధి హామీ కూలీలు సమ్మెలో పాల్గొని ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కూలీలపై ఉందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీ ఎల్లమ్మ సైదమ్మ .జానీ .పద్మ వెంకటమ్మ .శైలజ .కవిత తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాల :** కార్మిక వర్గానికి ఇబ్బంది గా ఉన్న కొత్త లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిఐటీయు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలో ఆదివారం నాడు లారీ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులతో కలిసి జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రానికి ముందుగా ఉన్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసి, కొత్త చట్టాలను తీసుక వస్తూ, కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.అన్ని జాతీయ కార్మిక సంఘాలు జూలై 9వ తేదీన దేశ వ్యాప్తంగా జరిపే సార్వత్రిక సమ్మె లో కార్మిక, కర్షక, సంఘాల అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్లు లారీ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటీయు) అధ్యక్షులు సయ్యద్ అజీజ్, కొత్తపల్లి శ్రీను, శివ,నడిగోటి అంజయ్య, పండుగ క్రిష్ణ,జడల రామలింగయ్య, రవీందర్ రెడ్డి, సత్యనారాయణ, వివిధ ప్రజా సంఘాల నాయకులు కోనేటి రాములు,రూపని ఇద్దయ్య, లోడే విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



**మోత్కూర్ :** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను



నిరసిస్తూ ఈ నెల 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక కెఆర్ భవన్‌లో ప్రజా సంఘాల ముఖ్య నాయకులు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీ నర్సయ్య, సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, గీతా పనివారల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, ఏఐటీయూసీ మండల కార్యదర్శి జంగ నర్సయ్య, సివిల్ సప్లయ్ హమాలి యూనియన్ అధ్యక్షుడు పురుగుల రవి, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మొగుళ్ళ శేఖర్ రెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో....... మోత్కూర్ పట్టణ కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి మాట్లాడుతూ ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం కదం తొక్కాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం ప్రతినిధులు రాచకొండ రాములమ్మ, మెతుకు అంజయ్య, తీగల సావిత్రమ్మ, గుండు లక్ష్మి, బొల్లు రంగమ్మ, జి నవనీత, వల్లాల అనసూయ, శోభ తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ :** కోదాడ పట్టణ ఐక్య కార్మిక సంఘాల సమావేశం కోదాడ ఏఐటీయూసీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐటియుసి, ఐ ఎన్ టి యు సి, సి ఐ టి యు,ఐ ఎఫ్ టి యు,బి ఆర్ ఎస్ కె వి, పిడిఎం,సంఘాల జాయింట్ సమావేశం జరిగింది. ఈ సమావేశ ను ద్దేశించి ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనెల 9న జరిగే ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో సగటు ఒక కుటుంబం బతకడానికి కనీసం 26 వేల రూపాయలు కావాలని, ప్రజా రావణ ప్రభుత్వ యాజమాన్యంలో ఉండాలని, వైద్యం ప్రభుత్వ యాజమాన్యంతోటే ఉండాలని, రైతు పండించిన పంటకు కనీసం మద్దతు ధర అమలు చేయాలని, ప్రభుత్వ స్కీముల కింద పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు నుంచి ఇన్సూరెన్స్ లో వృద్ధాప్యంలో పెన్షన్ సౌకర్యం ఉండాలని, కేంద్ర ప్రభుత్వం కార్మిక,రైతు ప్రజా వ్యతిరేక విధానాల పైన నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడలు రద్దు చేయాలని సమ్మె జరుగుతున్నట్టు తెలిపారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ ని పది లక్షలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మిట్ట గడుపు ముత్యాలు, ఐఎన్టియుసి నాయకులు ఉప్పు శ్రీను, ఐఎఫ్టియు నాయకులు ఒక్క వంతుల నరసింహారావు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, పి డి యం రాష్ట్ర కన్వీనర్ అంజయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి షేక్ లతీఫ్,కార్మిక సంఘాల నాయకులు ఉదయగిరి కర్ల సుందరబాబు, రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు (1998-99 బ్యాచ్) ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం రోజున హైదరాబాదులోని కర్మనఘాట్ శుభం కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరుపుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకుంటూ నాటి స్మృతులను చిన్ననాటి బాల్యంలోని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంతో ఉప్పొంగారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మల్లప్ప,గులాంనబి మమ్మద్, జీవిత,పూర్వవిద్యార్థులు మాధవాచారి, భావనాబుషి, ప్రభాకర్,ఆకుల సాయికుమార, గిరి ప్రసాద్, కట్కూరి ఆంజనేయులు, గునుగంటి యాదయ్య,ఈద కృష్ణ,కొడిచెర్ల రవి,గుడ్డేటి యాదగిరి, సతీష్ రెడ్డి,వెంకటయ్య,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ఎమ్మెల్యే వినూత్న ఆలోచన

## విద్యార్థులకు నూతన ఉత్సాహం

## తల్లిదండ్రుల కళ్ళలో ఆనందం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడం కోసం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వినూత్నంగా ఆలోచించారు. తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ స్కూళ్లలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ఫౌండేషన్ తరపున ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదివారం నియోజకవర్గంలోని క్యాంప్ కార్యాలయానికి విద్యార్థులను పిలిపించి వారిని సన్మానించి ఫౌండేషన్ చైర్పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మీ చేతుల మీదుగా నగదు పురస్కారాలను అందజేశారు. మర్రిగూడ మండలంలో ఏడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 21 మంది విద్యార్థినీ విద్యార్థులు నగదు పురస్కారాలు అందుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలు దీటుగా విద్యా బోధనలో ముందున్నాయని సృజనాత్మకతతో కూడిన విద్యను అందిస్తున్నాయని ఆయన అభినందించారు. నగదు బహుమానాలు అందుకున్న విద్యార్థులు నూతన ఉత్సాహంతో మంచిగా చదువుకొని భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకుంటామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. పురస్కారాలు అందుకుంటున్న సమయంలో తల్లిదండ్రుల కలలో ఆనందం వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్, మర్రిగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కళా శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు ఈద నాగరాజు , విద్యార్థులు గడ్డం స్పందన, వైష్ణవి, చందు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అంతర్గత సిసి రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని దామర భీమానపల్లి గ్రామంలో అంతర్గత సిసి రోడ్లకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ చిలువేరు విష్ణు ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. గ్రామంలో రోడ్లు చెడిపోవడం వలన వర్షం పడితే నీరు నిల్వ ఉండి ప్రజల రాకపోకలకు అంతరాయం కలుగుతుందని లేఖలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వెంట మర్రిగూడ మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి ఉన్నారు.

సూర్య

www.suryaa.com



# జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే






చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఆర్యవైశ్యులకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వము పెద్దపీట వేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే. బాలునాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గం లో ఎంతోమంది ఆర్యవైశ్యులకు వివిధ రకాల పదవులు ఇచ్చి గౌరవించిందని ఆయన అన్నారు. ఈరోజు ఆదివారం చింతపల్లి మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్లో గాంధీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు ఎమ్మెల్యే నేనావత్ బాలునాయకుని పుష్పగుచ్ఛమిచ్చి, శాల్వా కప్పి ఘనంగా సన్మానించారు.. విగ్రహ ఆవిష్కరణ అనంతరము పలువురు ఆర్యవైశ్యులను విగ్రహ దాతను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు తేలుకుంట్ల చంద్రశేఖర్, చింతపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వందనపు ఆంజనేయులు. ఆర్యవైశ్య మహాసభ మండల కమిటీ సభ్యులు, విగ్రహ దాత చెట్లపల్లి. హరిప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల. వెంకట రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు, పెద్దలు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి ఆలయంలో లక్ష పుష్పార్చన పూజలు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఏకాదశి పర్వదినాన్నిపురస్కరించుకుని యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ ఆలయంలో స్వామి అమ్మవారులకు ఆలయ అర్చకులు ఘనంగా లక్ష పుష్పార్చన పూజలు నిర్వహించారు. సుమారు గంట పాటు,ప్రధాన ఆలయంలోని ప్రధాన ఆలయ ముఖమండపంలో లక్ష పుష్పార్చన పూజలు, పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం చేపట్టారు.ఆలయ అర్చకులు వేదపండితుల,వేద మంత్రోచ్ఛారణ చేత,సన్నాయి మేళం నడుమ ఆలయ సంప్రదాయం ప్రకారం ఈ ఉత్సవం శాస్త్రోక్తంగా జరిగింది.లక్ష పుష్పార్చన పూజల్లో పాల్గొన్న భక్తులకు, విశిష్టతను తెలియజేశారు. అదేవిధంగా తొలి ఏకాదశి పర్వదినం కావటంతో యాదగిరిగుట్ట ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. ఆదివారం కావడంతో ఆలయానికి అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులు.స్వామి వారి ఉచిత దర్శనానికి దాదాపు రెండు గంటలు సమయం,ప్రత్యేక ప్రవేశ దర్శనానికి దాదాపు గంట సమయం పడుతుంది. ఉదయం నుంచే భక్తులు స్వామి వారిని దర్శించుకుని ఆర్జిత పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు.



# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికే ప్రతిభ పురస్కారాలు

## – మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికీ మరియు ప్రభుత్వ బడులను బ్రతికించుకోవడానికి ప్రతిభ పురస్కారాలనీ,నగదు బహుమతలను అందజేస్తున్నామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.ఆదివారం 2024-2025 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో మొదటి స్థానం ద్వితీయ స్థానం తృతీయ స్థానం సాధించిన విద్యార్థులకు సన్మానం,నగదు బహుమతి, ప్రతిభ పురస్కారాలను తన సతీమణి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఛైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మొదటి స్థానం సాధించిన వారికి 15,000 రూపాయలు, ద్వితీయ స్థానం సాధించిన వారికి 10,000 రూపాయలు, తృతీయ స్థానం సాధించిన వారికి 7,500 రూపాయలు నగదు బహుమతి ప్రతిభ పురస్కారాలను అందజేశారు. అనంతరం కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఛైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వ స్కూళ్లను ఎంకరేజ్ చేయడానికి ఈ కార్యక్రమం చేపట్టాం అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు ఆర్థిక సహకారం అందిస్తూ ప్రోత్సాహం కలిగిస్తే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని రాజగోపాల్ రెడ్డి మంచి సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టారనీ తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ క్యాంపు కార్యాలయంలో అభివృద్ధి పైన ఎన్నో సమీక్ష లు చేశాం కానీ ఇదే మంచి కార్యక్రమం అన్నారు. మన సంపాదించుకున్న ధనం పోతుంది, కానీ మనం చదివిన జ్ఞానం ఎటు పోదు అన్నారు. చదువుకున్న వ్యక్తి పదిమందికి సహాయంగా ఉంటాడు అని తెలిపారు. చదువు లేకపోవడం వల్లనే అజ్ఞానంతో సమస్యల వలయం లో చిక్కుకుని పోతున్నారు మద్యానికి బానిస అవుతున్నారన్నారు. లేచింది నిద్ర లేచింది మహిళా లోకం దద్దరిల్లింది పురుష ప్రపంచం అంటూ పాట పాడినారు.కష్టపడి చదువుకున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, విద్యార్థులకు సహకారం అందించడానికి సుశీలమ్మ ఫౌండేషన్ ఎప్పుడు ముందు ఉంటుందనీ హామీ ఇచ్చారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 62 ప్రభుత్వ పాఠశాలల కు చెందిన 188 విద్యార్థినీ విద్యార్థులను సన్మానించి, ప్రతిభ పురస్కారంతోపాటు నగదు బహుమతలని అందజేసినారు.

# వేద పాఠశాల ప్రహరి గోడ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట టెంపుల్ సిటీ ఆవరణలో నూతనంగా నిర్మాణం చేయనున్న వేద పాఠశాల ప్రాకారాల నిర్మాణ పనులకు లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భూమి పూజ నిర్వహించారు.అనంతరం వన మహోత్సవం కార్యక్రమం సందర్భంగా టెంపుల్ సిటీ వేద పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకట్రావు ఐఏఎస్, అధికారులు పాల్గొన్నారు.

# పారంపర్య వైద్యుల సేవలు అమోఘం

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : పారంపర్య వైద్యులు గత కొన్ని సంవత్సరాలుగా అందిస్తున్న సేవలు అమూల్యమైనవని అనేక వ్యాధులు వారి సేవలతో నయం అవుతున్నాయని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. యాదగిరిగుట్ట లో భారీ ఎత్తున వందలాదిమంది పరంపర్య వైద్యులు ఇతర రాష్ట్రాల వాళ్ళు జార?ండ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి ముఖ్య అతిథులుగా రాష్ట్రపరంపర్య వైద్యులు ప్రథమ వార్షికోత్స వాన్ని విజయవంతం చేసినారు. పారంపర్య వైద్య మహా సంఘం అధ్యక్షులు దొంతియాద్రి మహర్షి అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి శ్రీ రామంచి శ్రీనివాస్ పెద్ద ఎత్తున తెలంగాణ ప్రాంతంలో ఉన్న పారంపర్య వైద్యులను ఏకం చేసి ప్రథమ వార్షికోత్సవాన్ని విజయవంతం చేశారని పలు రాష్ట్రాల వీరు కొనియాడారు. అదేవిధంగా ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పారంపర్య వైద్యులందరికీ నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అదేవిధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు తో మాట్లాడి సంఘం కార్యాలయానికి స్థలం కూడా కేటాయింపు చేస్తానని హామీని ఇచ్చారు. అదేవిధంగా ఆయుర్వేద మహానుభావులు పండితులు శ్రీ జమాల్ ఖాన్ ఎంతో అండగా నిలబడుతూ సంఘానికి అన్ని విధాల నేనున్నా అనుకుంటూ ప్రతి కార్యాలయం కార్యక్రమానికి హాజరవుతున్నందుకు సంఘం తరఫున కృతజ్ఞత తెలియజేస్తున్నాము. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి పుత్తూరు రాజు, పుత్తూరు కట్లు అని పిలవబడే మహానుభావులు కొన్ని తరాల నుండి వీరు విరిగిన ఎముకలకు కట్లు కడుతున్నారు. పారంపర్య వైద్యులందరినీ ఉదయ తెలుగు రాష్ట్రాలవాలను అదేవిధంగా ఇతర రాష్ట్రాల వారిని కూడా వైద్యులందరినీ ఏకం చేసి పారంపర్య వైద్య మహా సంఘం ఏర్పాటు చేసినందుకు వారికి అభినందనలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఈ మహోన్నతమైన కార్యక్రమంలో వైద్య శ్రీ రామంచి శ్రీనివాస్ వైద్యరత్న అవార్డు ఇస్తూ ధన్వాంతరి దైవ విగ్రహమును పంచలోహంతో తయారు చేయించి వైద్యనాథుడని ప్రశంసించినారు. ఈ కార్యక్రమంలో పారంపర్య వైద్య మహా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ దొంతియాత్రి మహారాష్ పారంపర్య వైద్య మహా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.చంద్రశేఖర్ రాజు, వారంపర్య వైద్యం కేంద్ర కమిటీ సభ్యులు శ్రీ జమాల్ ఖాన్, ఐదు రాష్ట్రాల ప్రొఫెసర్లు పెద్దలు పరంపర్య వైద్యులు ఉపాధ్యక్షులు భాను ప్రసాద్, కోశాధికారి తోవిటి దుర్గారాణి, వేమరాజు, అరుణ, అయితే రాజయ్య, బండి వెంకటేశ్వర్లు, సిహెచ్ రవీందర్, బుర్ర రామారావు, పద్మారావు, బొబ్బిలి మోహన్, దాద వెంకటరావు, రామకృష్ణయ్య అందరు పాల్గొని సన్మానించినారు.

# స్వామివారి సేవలో తోగుట ఆశ్రమం పీఠాధిపతి

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న శ్రీ మాధవానంద సరస్వతి స్వామీజీ,తోగుట ఆశ్రమ పీఠం అధిపతులు ఆలయ సంప్రదాయం ప్రకారము వారికి ఈవో వెంకట్రావు ఐఏఎస్ ఆధ్వర్యములో ఆలయ అర్చకులు పూర్ణకుంభం స్వాగతం పలికిన పలికినారు. అర్చకులు, వేద పండితులు, వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా స్వామి వారి చిత్రపటం,లడ్డు ప్రసాదంను ఈవో ఎస్. వెంకట్రావు ఐఏఎస్ అందజేశారు. శ్రీ స్వామి వారి ఆశీస్సులు భక్తులందరకు ఉండాలని మంగళశాసనములు చేసియున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి పాల్గొన్నారు.

